# నవభూమి హైదరాబాద్

02 సెప్టెంబర్,2025 మంగళవారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in




# సహాయక, మరమ్మతు పనులు వేగవంతం చేయండి

- వర్షాలు, వరదలతో నష్టాలపై సమగ్ర వివరాలతో 2 రోజుల్లో నివేదిక
- సమగ్ర నివేదికతో ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బృందం
- మృతుల కుటుంబాలకు, పశువులు కోల్పోయిన వారికి పరిహారం
- నష్టపోయిన జిల్లాలకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు
- విపత్తుల సమయంలో కలెక్టర్లు, ఎస్పీలు తక్షణమే రంగంలోకి దిగాలి
- వరదలపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1:** ఇటీవల భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ల పునర్నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఆర్ఎఫ్) నిధులున్నా నిబంధనల ప్రకారం వాటిని వ్యయం చేయడంలో అలసత్వం చూపడంపై ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినా కేంద్రం నుంచి సరైన సహాయం అందకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. గతంలో కేంద్రం ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం... గతేడాదికి సంబంధించి రావల్సిన నిధులు.. ప్రస్తుతం వ్యవసాయ, పశు సంవర్ధక, నీటిపారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వైద్యారోగ్య, విద్యుత్ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టంపై సమగ్ర నివేదికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల నాలుగో తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి అందజేస్తుందని సీఎం తెలిపారు.

భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందని అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించు కొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సీఎం సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా సంఘాలు ఉండేవని సీఎం గుర్తు చేశారు. నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన నిబంధనలు పరిశీలించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. నివేదికపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసు కుంటామని సీఎం తెలిపారు. తమ ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలోని 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పిస్తే కేంద్రం దృష్టికి తీసుకెళతామని సీఎం తెలిపారు.

నీట మునిగిన సబ్ స్టేషన్ల స్థానంలో అధునాతన సామగ్రి, సామర్థ్యంతో కూడిన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కు సీఎం ఆదేశించారు. పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాల నిర్వహణ, ఏర్పాటుపై సమీక్ష నిర్వహించి పరిష్కారంతో రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం సూచించారు.



# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

- మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1:** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రం లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహద పడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సెర్ప్ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల డ్రామాలు

ప్రజలు వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు : బిఆర్ఎస్

5

# బిజెపి చేతిలో కీలుబొమ్మ సిఎం రేవంత్

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- సిఎం మాట్లాడేది చూస్తే మానసిక అనిపిస్తుంది
- ఫిరాయింపుల ఎమ్మెల్యే లను వెంటనే భర్తరఫ్ చేయాలి



5

# రూ.9.8లక్షలకు లడ్డూ వేలం



**మన్నెగూడ-నవభూమి:** విజయ్ జేబీ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో 6 రోజులుగా పూజలందుకుంటున్న వినాయక మండలిలో సోమవారంలడ్డు వేలం పాట జరిగింది. ఈ సందర్భంగా రూ.9లక్షల 80 వేల1లకు అత్యధి కంగా పాడి పెద్ద లడ్డు గెలుపొందిన ఈడీ కిరణ్‌కుమార్‌కు అలాగే చిన్న లడ్డు రూ.6 లక్షల 1కు పాడుకున్న ఈడీ ప్రదీప్ కుమార్‌కు సీఎండీ విజయ్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా గణేశుని వేలం పాటలో లడ్డూ దక్కించుకున్నవారికి శుభాకాంక్షలు అందజేశారు.

# గ్లోబల్ మున్నూరు కాపు మీట్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ వద్దిరాజు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1 :** అమెరికాలోని వాషింగ్టన్ సమీపాన ఉన్న లీస్ బర్గ్ వీఏలో జరుగుతున్న గ్లోబల్ మున్నూరుకాపు మహాసభ ప్రాంగణానికి చేరుకున్న సందర్భంగా ఎర్ర తివాచీ పర్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో వినాయక నవరాత్రుల సందడి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** వినాయక నవరాత్రుల సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కమల ప్రసన్న నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అలాగే రిక్షాపుల్లర్స్ కాలనీ రోడ్ నంబర్ 29లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద స్థానికులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరైన డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు స్థానికులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించి పాల్గొన్న వారందరికీ ప్రసాదాలు అందజేశారు. వినాయక నవరాత్రుల సందర్భంగా సమాజంలో సౌభ్రాతృత్వం, పర్యావరణహితం, శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉందని వారి కోరారు.

ఇలాగేనా లేక కొంచెం మరింత విస్తృతంగా (ఉదా: కార్పొరేటర్ ప్రసంగం, ప్రజల స్పందన, ఆధ్యాత్మిక వాతావరణం వంటి వివరాలు కలుపుతూ) కావాలనుకుంటున్నారా?

# ఫార్ములా ఈవి కారు ప్రాజెక్ట్‌పై తెలంగాణ గవర్నర్‌తో జేఎన్టీయూహెచ్ విద్యార్థుల భేటీ

- టీమ్ హెక్సావాట్స్ రేసింగ్ బృందం కృషిని అభినందించిన శ్రీ జిష్ణు దేవ్ వర్మ





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లోని యూసీఈఎస్‌టీహెచ్ కళాశాలకు చెందిన విద్యార్థుల బృందం సోమవారం తెలంగాణ గవర్నర్, జేఎన్‌టీయూహెచ్ ఛాన్సలర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసింది. టీమ్ హెక్సావాట్స్ రేసింగ్ పేరుతో ఫార్ములా తరహా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) కారుపై తాము చేస్తున్న ప్రాజెక్ట్‌ను వారు గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ఫార్ములా భారత్ 2026లో ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీ కింద పోటీ పడుతున్న తెలంగాణ నుండి తమ బృందం ఏకైక జట్టు అని తెలిపారు. దేశవ్యాప్తంగా 39 ఇతర ఫార్ములా స్టూడెంట్ ఈవీ జట్లతో తాము పోటీ పడుతున్నామని వారు పేర్కొన్నారు. తమ బృందం యొక్క లక్ష్యాలు, ఇప్పటి వరకు చేసిన పని పురోగతి గురించి వారు గవర్నర్‌కు వివరించారు. తరగతి గదిలో నేర్చుకునే సిద్ధాంతాలతో పాటు, ఆచరణాత్మక ఇంజనీరింగ్పై తాము దృష్టి పెడుతున్నామని వారు చెప్పారు.

ఈ బృందంలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వంటి మూడు విభిన్న విభాగాల నుండి మొత్తం 25 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతులు డాక్టర్ కె. హెచ్. ఫణి శ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతులు డాక్టర్ ఎస్. నాగ శారద వారి ప్రయత్నాలకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ బృందం ఈవీ కారు డిజైన్‌ను పూర్తి చేసి ధృవీకరణ పొందిందని, ఇప్పుడు ప్రోటోటైప్ తయారీ, పరీక్షల కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రాజెక్ట్ ప్రవేశ రుసుమును భరించడంలో యూసీఈఎస్‌టీహెచ్ అధికారులు, 2002 బ్యాచ్‌కి చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థిని అపర్ణ బృందానికి మద్దతు ఇచ్చారు. విద్యార్థుల బృందాన్ని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, పూర్వ విద్యార్థుల వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ పి. భ్రమర, ఫ్యాకల్టీ మెంటర్‌లు ప్రశంసించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ శ్రీ రష్మిక్, యూనివర్సిటీ, పూర్వ విద్యార్థుల నుండి లభించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలకు నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

# లాల్ బహదూర్ క్లబ్‌కు 50 ఏళ్లు పూర్తి

## ఘనంగా జరుపుకుంటున్న స్వర్ణోత్సవ వేడుకలు

- సాంస్కృతిక, పౌర సేవల్లో తన వంతు పాత్ర పోషిస్తున్న క్లబ్
- భవిష్యత్తులో క్లబ్ మరిన్ని సామాజిక సేవలు అందిస్తుందని సంస్థ సభ్యుల వెల్లడి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** నగరంలోని ప్రతిష్టాత్మకమైన లాల్ బహదూర్ క్లబ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకుంటోంది. 1969లో దివంగత వి. కామేశ్వర రావు, కె.జి.కె. మూర్తి, యు.ఎల్. నరసింహం, మాల్ రెడ్డి, డి.ఎస్. మెహతా, పి. వెంకట రావు మరియు పి. లక్ష్మీనారాయణ నాయుడు వంటి ప్రముఖుల చేతుల మీదుగా ఈ క్లబ్ ప్రారంభించబడింది. భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి పేరు మీద ఈ క్లబ్ ను స్థాపించి, సొసైటీస్ యాక్ట్ కింద నమోదు చేశారు. క్లబ్ ప్రారంభమైన తొలి నాళ్లలో రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే వంటి జాతీయ పండుగలను ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత, 1969లో తొలి గణేష్ చతుర్థి వేడుకను జరిపి, ప్రతి సంవత్సరం దీనిని కొనసాగిస్తూ వస్తున్నారు. ప్రతి ఏటా గణేష్ చతుర్థి ఉత్సవాల్లో భాగంగా పౌరాణిక చిత్రాల ప్రదర్శన, బుర్ర కథలు, నాటకాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు మరియు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పలు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని ప్రఖ్యాత సంగీత బృందాలు, చిత్ర పరిశ్రమకు చెందిన ప్రతిభావంతులు క్లబ్ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.

క్లబ్ సభ్యులు, దాతల సహకారంతో నిరుపేదలకు ప్రతి ఆదివారం ఆహారం పంపిణీ చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ మిల్క్ ఫెడరేషన్ లిమిటెడ్ ఏజెన్సీని పొంది, పి. రాజేంద్రనాథ్ నాయకత్వంలో పాల పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు.

**పౌర సేవల్లో అగ్రగామి:**

సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, పౌర సేవల్లో కూడా క్లబ్ తన వంతు పాత్ర పోషిస్తోంది. క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తున్నారు. అంతేకాకుండా, వీధి దీపాలు, రహదారులు, మురుగునీటి పారుదల, త్రాగునీటి పైప్‌లైన్ల నిర్వహణ వంటి పౌర సదుపాయాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు:**

క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ చతుర్థి పూజలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. తొలి గణేష్ చతుర్థి పూజను దివంగత కూచి పిచ్చయ్య శర్మ నిర్వహించగా, 2001 నుండి శ్రీ లంకా రామనాథం, శంకర్ మంచి కాశీ ప్రసాద్ శర్మ మరియు కొడమంచిలి శ్రీనివాస శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ సావనీర్‌ను రూపొందించి, సవరణలు చేసిన డాక్టర్ ఆర్. యాదగిరికి క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా క్లబ్ మరిన్ని సామాజిక సేవలు అందిస్తుందని సంస్థ సభ్యులు పేర్కొన్నారు.

# జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్ ఆకస్మిక తనిఖీ

## యూసీఈఎస్‌టీహెచ్ క్యాంపస్‌లో క్లాస్ వర్క్‌ను పర్యవేక్షించిన డాక్టర్ వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఈరోజు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యూసీఈఎస్‌టీహెచ్) క్యాంపస్‌లో ఆకస్మిక పర్యటన జరిపారు. మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల క్లాస్‌వర్క్‌ను పర్యవేక్షించడానికి ఆయన క్యాంపస్‌లోని క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి క్లాసులు ఎలా జరుగుతున్నాయి, ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని ఆరా తీశారు. క్లాస్‌వర్క్ క్రమం తప్పకుండా జరుగుతోందని విద్యార్థులు ఆయనకు తెలిపారు. క్యాంపస్‌లో ర్యాగింగ్‌కు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తెలుసుకున్న రిజిస్ట్రార్ సంతోషం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ క్యాంపస్‌ను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా నిర్వహించడంలో భాగంగా, విద్యార్థులందరూ ఎటువంటి భయం లేకుండా చదువుకునే వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రిజిస్ట్రార్ క్లాస్ రూమ్‌లలో పారిశుధ్యం, పరిసరాల శుభ్రత వంటి ఇతర సౌకర్యాలను కూడా పరిశీలించారు. టైమ్ టేబుల్స్ ప్రకారం క్లాస్‌వర్క్ సక్రమంగా నడుస్తున్నట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో యూసీఈఎస్‌టీహెచ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రఘురామ్ కూడా రిజిస్ట్రార్ వెంట ఉన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ విద్యార్థుల విద్యా ప్రమాణాలను, క్యాంపస్ వాతావరణాన్ని మెరుగుపరచడానికి యూనివర్సిటీ చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని అధికారులు తెలిపారు.

# ఉమా పుత్రుడు, శ్రీ పార్వతి పరమేశ్వర తనయుడికి, బొజ్జ గణపయ్యకు శిరస్సుపై మోస్తూ శోభాయాత్రలో పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు కుందన్ కార్తీక్

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 01 (నవభూమి ప్రతినిధి)**– 5వ రోజున పటాన్చెరు లో గౌతంనగర్ శ్రీ విఘ్నేశ్వర స్వామి లడ్డూ వేలంపాట మరియు శోభాయాత్ర ఘనంగ నిర్వహించారు– బీజేపీ జిల్లా మహిళా మోర్చా శ్రీమతి కొల్లోల సుజాత పటాన్చెరు పట్టణంలోని గౌతంనగర్ కాలనీలోని వినాయక చవితిరోజులు మండపాల వద్ద 5 రోజులు శ్రీ విఘ్నేశ్వర స్వామి కి ప్రతిరోజు స్వామిని భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. హైదరాబాద్ యువ పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్ .శ్రీ విఘ్నేశ్వర స్వామికి 31 ఆగస్టు రాత్రి ఏ 12:00 గంటలకు ఆదివారం 5వ రోజున, భారీ ఊరేగింపుతో శిరస్సున మోస్తూ శోభాయాత్ర నిర్వహించారు, బీజేపీ జిల్లా మహిళా మోర్చా శ్రీమతి కొల్లోల సుజాత %ు% హైదరాబాద్ చెందిన అద్వర్యంలో అంగరంగా వైభవంగా లడ్డూ వేలంపాట మరియు గణేష్ శోభాయాత్ర ప్రారంభమైంది.విఘ్నేశ్వర స్వామికి పూజలు తరువత లడ్డు వెలంపటలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పటాన్చెరు కు చెందిన దంపతులు – రాజు ముదిరాజ్, వినోద్ ముదిరాజ్, సాయి చందు ముదిరాజ్ , నాగసాని జగదీష్ ముదిరాజ్ %ు% పవర్, తదితరులు పలుగొన్నారు. తదుపరి శ్రీ విఘ్నేశ్వర స్వామికి స్వామి శోభాయాత్ర లో విద్యుత్ అలంకరణ నృత్యాల తో యువకులు చిన్నారులు మహిళలు బతకమ్మ పాటలతో శోభాయాత్రలో పలుగొన్నరు. ఈ ఆధ్యాత్మిక శోభాయాత్ర భారీ గణపయ్య భక్తజనులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పటాన్చెరు లోని సాయి చెరువులో శ్రీ మహా గణపయ్య నిమజ్జనం శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం 01 సెప్టెంబర్, రోజు న గంగమ్మ తల్లి వడికి, చేర్చారు భక్తులు . ఆధ్యాత్మిక శోభాయాత్రలో శివ చిట్ల మీడియా సంచాలకులు, శ్రీకాంత్ సునీత దంపతులు, హైదరాబాద్ యువ పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్, సంజన, స్ఫూర్తి, భావన, కన్నయ్య, హారిక, సాయి తేజ, తదితరులు పలుగొన్నారు..

# అరుదైన శస్త్రచికిత్సతో 60 ఏళ్ల రోగి ప్రాణాలు కాపాడిన అమోర్ హాస్పిటల్స్

- సంచలనం సృష్టించిన స్పైన్ డికంప్రెషన్, ట్యూమర్‌తో పాటు థైరాయిడెక్టమీ తొలగింపు
- వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో సాధ్యమైందని వైద్యుల వెల్లడి
- అమోర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 01:** హైదరాబాద్‌లోని కూకట్ పల్లి లో అమోర్ హాస్పిటల్స్ వైద్య రంగంలో మరో అద్భుతమైన ఘనత సాధించింది. ఒకేసారి మూడు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, జీడిమెట్లకు చెందిన 60 ఏళ్ల శ్రీ ఈశ్వర్ రావుకు కొత్త జీవితాన్ని ప్రసాదించింది. ఈ అరుదైన శస్త్రచికిత్సలో డి9 ఎల్ 3 స్పైనల్ డికంప్రెషన్, డి11 ట్యూమర్ తొలగింపు మరియు నాల్గవ స్టేజ్ థైరాయిడ్ క్యాన్సర్ కోసం థైరాయిడెక్టమీ వంటివి ఉన్నాయి.

ఈ విజయాన్ని ప్రకటించడానికి బాలా నగర్ మెట్రో సమీపంలోని అమోర్ హాస్పిటల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. రోగి వెన్నెముకలోని డి11 స్థాయిలో ఏర్పడిన ట్యూమర్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. అదే సమయంలో, ఛాతీ వరకు విస్తరించిన నాల్గవ స్టేజ్ థైరాయిడ్ క్యాన్సర్‌తో రోగి బాధపడుతున్నారు.

అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సలో ముందుగా స్పైనల్ డికంప్రెషన్ మరియు స్టెబిలైజేషన్‌తో పాటు డి11 ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించారు. అనంతరం, అదే సమయంలో, థైరాయిడ్ క్యాన్సర్‌ను పూర్తిగా తొలగించడానికి టోటల్ థైరాయిడెక్టమీ నిర్వహించారు. ఈ అసాధారణమైన ఆపరేషన్ ఆర్థోపెడిక్, న్యూరోసర్జరీ, సర్జికల్ ఆంకాలజీ వంటి వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో సాధ్యమైందని వైద్యులు పేర్కొన్నారు. వెన్నెముక, థైరాయిడ్ గ్రంథి రెండింటికీ ఒకేసారి శస్త్రచికిత్స చేయడం అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుందని డాక్టర్లు తెలిపారు. విలేకరులతో మాట్లాడిన అమోర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, శస్త్రచికిత్స బృందానికి నాయకత్వం వహించిన డా. కిషోర్ బి. రెడ్డి, ఈ శస్త్రచికిత్స మా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, బహుళ విభాగాల సమన్వయానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లకు కచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యం, జట్టు స్ఫూర్తి చాలా అవసరమని తెలిపారు. మా వైద్య బృందం ఈ విజయం సాధించినందుకు నేను గర్వపడుతున్నాను అని అన్నారు.

న్యూరోసర్జన్ డా. ముజాహిద్ మాట్లాడుతూ, డి11 ట్యూమర్ వెన్నుపూసపై తీవ్ర ఒత్తిడిని కలిగించిందని, ట్యూమర్‌ను తొలగించడం ద్వారా పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని తప్పించగలిగామన్నారు. అలాగే వెన్నెముకను స్థిరంగా ఉంచగలిగాం అని వివరించారు. థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సను నిర్వహించిన డా. పూజిత, డా. కళ్యాణ్ మాట్లాడుతూ, వెన్నెముక శస్త్రచికిత్స తర్వాత థైరాయిడ్ గ్రంథిలో క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో టోటల్ థైరాయిడెక్టమీ చేశామనిచెప్పారు. శస్త్రచికిత్స రోగి బాగా తట్టుకున్నారని వివరించారు. ఈ ప్రణాళిక ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది అని చెప్పారు.

రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, మా కుటుంబానికి కొత్త జీవితాన్ని ఇచ్చిన అమోర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బందికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. వారి అంకితభావం, 24 గంటల సంరక్షణ మాకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇచ్చాయి అని అన్నారు. ఈ అరుదైన విజయానికి అనస్థీషియా నిపుణుడు డా. జగదీష్, ఆపరేషన్ థియేటర్ నర్సులు పురభి, రేణుక, సమర్, ఐసీయూ బ్యాకప్ టీమ్ డా. ప్రథూష, మరియు మొత్తం వైద్య సిబ్బంది కృషి కారణమని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌తో, అమోర్ హాస్పిటల్స్ ఆధునిక వైద్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చింది.

# దివ్యాంగునికి న్యాయం చేసిన ప్రజా ప్రభుత్వం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం
- 2007 నుండి కారుణ్య నియామకం కోసం పోరాటం
- 2023 డిసెంబర్‌లో ప్రజా దర్బార్‌లో విజ్ఞాపన పత్రం ఇచ్చిన కర్నాటి రామకృష్ణ
- పంచాయతీ రాజ్ శాఖలో పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం





**హైదరాబాద్ నవభూమిప్రతినిధి సెప్టెంబర్1 :** కారుణ్య నియామకం కోసం దివ్యాంగుడైన కర్నాటి రామకృష్ణ 18 ఏ%శీ%ల్ల పాటు చేసిన పోరాటం, ఆ కుటుంబం పడిన ఆవేదనకు శ్రీ ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం న్యాయం చేసింది. కర్నాటి నాగేశ్వరరావు కొత్తగూడెం పంచాయతీ రాజ్ శాఖ లో పనిచేస్తూ, 2007 లో అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భార్య కర్నాటి రాణి, దివ్యాంగుడైన రామకృష్ణ, కోటేశ్వరరావు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పటికే 21 సంవత్సరాలు వయసున్న అతని పెద్ద కుమారుడు దివ్యాన్గుడైన కర్నాటి రామకృష్ణ కారుణ్య నియామకం కోసం చేసిన దరఖాస్తును పలు కారణాలతో పరిష్కరించలేదు. దీనితో ట్రిబ్యునల్ ను ఆశ్రయించగా 2013 అక్టోబర్ లో రామకృష్ణ కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ఉద్యోగం ఇవ్వలేదు. చిన్న కుమారుడు కోటేశ్వరరావు కి వివాహమై, ఆటో నడుపుతూ కుటుంబంతో విడిగా ఉంటున్నాడు. తల్లి రాణితో రామకృష్ణ ఉంటున్నాడు. దిక్కు తోచని స్థితిలో రాష్ట్రంలో ఏ . రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి%శీ%ది. దీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించటానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వెంటనే 2023 డిసెంబర్ లొ ప్రారంభించిన ప్రజా దర్బార్ లో కారుణ్య నియామకం కొరకు కర్నాటి రామకృష్ణ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ప్రజా దర్బార్ లో ఇచ్చే ప్రతి విజ్ఞాపనను ఆన్ లైన్ లో నమోదు చేసి, పరిష్కరించుటకు సంభందిత అధికారులతో సమీక్ష నిర్వహి స్తున్నారు. కర్నాటి రామకృష్ణ విజ్ఞాపనను %జమీ% అధికారులు పరిశీలించి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ దృష్టికి తెచ్చారు. మంత్రి ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు భద్రాద్రి– కొత్తగూడెం జిల్లాలో కర్నాటి రామకృష్ణ అర్హతకు తగిన విధంగా నిబంధనల మేరకు ఆఫీసు సభార్డినెట్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అశ్వారావుపేట సబ్ డివిజన్ ముల్కలపల్లి మండలంలో పోస్టింగ్ ఇచ్చింది. ప్రజా దర్బార్ ద్వారా న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి కర్నాటి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# జేఎన్‌టీయూ హెచ్‌లో గణేష్ మండపాన్ని సందర్శించిన బండి రమేష్

### ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూ హెచ్) క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ సోమవారం సందర్శించారు. ఈ మండపాన్ని యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యూనివర్సిటీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వినాయక ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్), జేఎన్‌టీయూహెచ్ జేఏసీ ఛైర్మన్ బిక్షపతి, యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ సన్నీ ఇమ్మాన్యూల్, ఇతర విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు

# గణేశ్ మండపాలను సందర్శించిన బండి రమేష్

### కూకట్‌పల్లిలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ప్రారంభం





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1 :** టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు గణేశ్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలకు చేరుకున్న ఆయన, నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఇంద్రానగర్ రాజు కాలనీ, కూకట్ పల్లిలోని కొండపల్లి వద్ద గల గణేశుడికి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అలాగే, ఈ కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను రమేష్ అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో దళిత భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జోరుగా గణేష్ లడ్డు వేలం పాటలు

- అపర్ణ సైబర్ జోన్ లడ్డును రూ.3.20 లక్షలకు దక్కించుకున్న బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి
- శుభోదయ కాలనీ పెద్ద లడ్డును రూ.1.40 లక్షలకు కైవసం చేసుకున్న తమ్మిన నవీన్ కుమార్
- 50 వేల 116 రూపాయలకు దక్కించుకున్న శుభోదయ కాలనీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీకాంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 1:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రతిష్టించిన గణేష్ ప్రతిమల నిమజ్జనం మొదలైంది. మండపాల వద్ద గణేష్ లడ్డూ వేలం పాటలు జోరుగా కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతిష్టించిన గణేష్ ప్రతిమను నిమజ్జనం చేశారు. అంతకు ముందు నిర్వహించిన గణేష్ లడ్డు వేలం పాటలో రూ.3.20 లక్షలకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా లడ్డును తీసుకెళ్లారు.

చందానగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో కాలనీవాసులు పాల్గొన్నారు. పెద్ద లడ్డును 1లక్ష 40వేల 116 రూపాయలకు తమ్మిన నవీన్ కుమార్ కుటుంబం కైవసం చేసుకుంది. చిన్న లడ్డును శుభోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీకాంత్ రెడ్డి 50 వేల 116 రూపాయలకు దక్కించుకున్నారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ లడ్డును భారీ ఊరేగింపుగా తమ తమ స్వగృహాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేలం పాటలో గణేష్ లడ్డును దక్కించుకున్న వారికి కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో శుభోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిగన్న, ఉపాధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి వెంకటరామ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





# సిఎంకు ఇబ్బందులు రాకుండా విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1 (నవభూమి ప్రతినిధి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఇబ్బందులు రాకుండా చూడాలని విఘ్నేశా మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట విఘ్నహారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని పూజలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ గారు పూజలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిందని ప్రజా ప్రభుత్వంలో విఘ్నాలు రాకుండా పరిపాలన కొనసాగాలని విగ్నేశ్వరుని పూజించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆ ఆటపాట ఆడారు శాంతియుతంగా గణపతి నిమర్జనం చేసుకోవాలని యువతను కోరారు ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన గూడ సాయి ప్రవీణ్ గౌడ్



మహేందర్ యూత్ కమిటీ ఎస్ రమేష్ దత్తాత్రేయ ఎన్ విక్రమ్ స్వాతి అనిత సుమలత తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఫిరోజ్‌గూడలో వినాయక నవరాత్రుల సందడి

- వచ్చాక పూజలు చేసిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** వినాయక నవరాత్రి వేళ భక్తి శ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ పరిధిలోని వై డబ్ల్యు ఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు



నిర్వహించి, మండపం వద్ద స్థానిక భక్తులతో కలసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, శాంతి సమాధానాల కోసం ఇటువంటి పూజా కార్యక్రమాలు ఉపయుక్తమవుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల డ్రామాలు

## ప్రజలు వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు : బిఆర్ఎస్ నాయకులు

- రాహుల్ చేసేది ఒకటి రేవంత్ చేసేది మరోకటి
- చరిత్ర గల కాంగ్రెస్ ఇలాంటి రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని సిఎం ఎన్నుకోవడం సిగ్గు చేటు
- 100వంద కోట్లు తీసుకొని వాపస్ ఇచ్చింది అందరికి తెలిసిందే
- సిఎం రేవంత్ రెడ్డికి రాబోయో రోజుల్లో గుణపాఠం తప్పదు
- తెలంగాణ భవన్ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ నేత వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్‌పై అవినీతి రంగు పులుముతూ పీసీ ఘోష్ నివేదికపై సి.బి.ఐ కు కేసును అప్పజెప్పడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బీడు బారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏళ్లకేళ్ళుగా పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి. కాళేశ్వరంపై నివేదిక ఇచ్చిన పీసి ఘోష్ కమీషన్ అది పీసీ ఘోష్ కమిషన్ కాదనికాంగ్రెస్ పార్టీ కమిషన్ మాత్రమేనన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ - బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేననిఅన్నారు. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి చేతిలో కీలుబొమ్మ సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు నగరంలోని తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి , మాజీ ఛైర్మన్లు బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఒకపక్క చర్చ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ మా పార్టీకి చెందిన సీనియర్ శాసనసభ్యులను "మీరు అక్కడెందుకు, ఇక్కడికి మా దగ్గరికి వచ్చేయండి, నేనున్నా కదా మంచి చెడులు చూసుకోవడానికి" అనడం చూస్తుంటే సీఎం మానసిక పరిస్థితిఏరకంగాఉందోఅర్థమవుతుంది. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో దిగజారిన రాజకీయాలు చేస్తా ఉన్నారు. ఢిల్లీలో వారి అధినేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని రక్షించాలి, కిరాయించిన ఎమ్మెల్యేలను, ఎంపీలను తక్షణమే బర్తరాఫ్ చేయాలని పదేపదే అంటుంటే రేవంత్ రెడ్డి చేసే చర్యలు వారి పార్టీ అధినేత ఆలోచనలకు పూర్తిగావిరుద్ధంగాఉన్నాయి. మేనిఫెస్టోలోఫిరాయించిన ఎమ్మెల్యేలు ఎవరున్నా వారిని తక్షణమే బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అక్కడో న్యాయం. ఇక్కడ న్యాయమా.?రాజీవ్ గాంధీ తెచ్చిన చట్టాలను రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతా ఉన్నారు. రేవంత్ రెడ్డి నమ్మండి, నాపై నమ్మకం లేదా అని పదేపదే అంటున్నారు. రేవంత్ రెడ్డి "నిన్ను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకొని గోదారి ఈదినట్టే. నిన్ను నమ్ముకొని వచ్చిన పదిమంది ఎమ్మెల్యేలు ఆగమయ్యారు.. ఆ పదిమంది ఎమ్మెల్యేలు ఈరోజు ఇబ్బందులు పడతా ఉన్నారు. చెట్టుకోడు పుట్టకొకడు అయ్యిండు. నిన్ను ఎవరు నమ్మే పరిస్థితి లేదు, ప్రజలు కూడా నమ్మే పరిస్థితి లేదు. అసెంబ్లీలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ మా పార్టీ ఎమ్మెల్యేలతో రేవంత్రెడ్డిచేసిన వ్యాఖ్యలను తీవ్రంగాపరిగణిస్తావున్నాం. మూడునెలల్లోఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. స్పీకర్ స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. అదాని, అంబానీలు దేశాన్ని దోచుకుంటా ఉన్నారు అంటారు. బిజెపికి తొత్తులుగా ఉన్నారు వారిని తరిమికొట్టాలని రాహుల్ గాంధీ అంటుంటే, సీఎం రేవంత్ రెడ్డి వారితో రూపాయి కారు ఒప్పందం చేసుకొని 100 కోట్ల రూపాయలు చందా రూపంలో తీసుకొని వాపస్ చేయడం మనం అందరూ చూశారు. . రాహుల్ గాంధీ చెప్పేది ఒకటి రేవంత్ రెడ్డి చేసేది ఒకటి. సిబిఐ, ఐటీ, ఈడీ విషయంలో ఇవన్నీ బిజెపి జేబు సంస్థలని రాహుల్ గాంధీ అంటుంటే, రేవంత్ రెడ్డి సిబిఐ కి మా కేసును అప్ప చెప్పడం చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతుంది బిజెపి చేతిలో కీలుబొమ్మగా, తోలుబొమ్మలా మారిండు రేవంత్ రెడ్డి. ఇది వాస్తవం ప్రజలు గమనిస్తున్నారు. బిజెపి చెప్పినట్టు రేవంత్ రెడ్డి చేస్తా ఉన్నారు. ప్రతి ఒక్క అంశంలో బిజెపి నాటకంలో రేవంత్ రెడ్డి పాత్ర పోషిస్తా ఉన్నాడు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రేవంత్ రెడ్డి నిన్న చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీకి చీకటి రోజు. సీఎం పదవికి మచ్చ తెస్తూ ఈ విధంగా మాట్లాడడాన్నీ ఖండిస్తా ఉన్నాం. రాబోవు రోజుల్లో వారికి గుణపాఠం తప్పదు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యక్తిని సీఎంగా ఎంచుకోవడం సిగ్గుచేటు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తే రేవంత్ రెడ్డికి న్యాయస్థానంలో, ప్రతి వేదికపై గుణపాఠం తప్పదు.

# సిల్క్ టవర్స్ గణేష్ ఉత్సవంలో విశిష్ట అతిథుల సందర్శన - ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవం







**హైదరాబాద్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** సిల్క్ టవర్స్ గణేష్ ఉత్సవ మండపం ఈ రోజు ప్రత్యేక అతిథుల సందర్శనతో సందడిగా మారింది. మాజీ ఎంపీ మధు యాష్కి రోడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెడ్డి రామ్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త లయన్ డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి సిందూర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉమా మహేశ్వర్ రెడ్డి ట్రెజరర్ చంద్రశేఖర్ రెడ్డి సిల్క్ టవర్స్ కమిటీ సభ్యులు నాగార్జున్, శ్రీ రవి ప్రకాష్, అభిషేక్ రెడ్డి, విశాల్ రెడ్డి, నరేష్, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత ఆహ్లాదకరంగా మలిచారు. ప్రతిరోజూ జరుగుతున్న అష్టోత్తర శతనామార్చనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తి భావాన్ని నింపుతున్నాయి. స్త్రీలు చురుకుగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లల నృత్యాలు అందరినీ అలరించాయి. సిల్క్ టవర్స్ వాసులు అందరూ సమన్వయంతో పాల్గొని పరిశుభ్రత, అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. సమాజంలోని ఐక్యత, భక్తి, ఆనందాన్ని ప్రతిబింబిస్తూ ఈ గణేష్ ఉత్సవం ప్రతి రోజూ భక్తుల రద్దీతో ఘనంగా కొనసాగుతోంది

# లక్షా 16 వేలకు పలికిన వినాయక లడ్డు

## శ్రీనివాస్ నగర్ కాలనీలో పోటాపోటీగా జరిగిన వేలం పాట

## స్వామి లడ్డును దక్కించుకున్న మురహరి రావు దంపతులు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** కూకట్ పల్లి సర్కిల్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో గల బీఎంఆర్ రెసిడెన్సీలో ఆదివారం నిర్వహించిన వినాయక స్వామి లడ్డు వేలం పాట ఉత్సాహంగా జరిగింది. పలువురు పోటీ పడగా, ఈసారి గణేశుడి లడ్డు భారీ ధర పలికింది. పోటాపోటీగా జరిగిన ఈ వేలంపాటలో పేరం మురహరి రావు దంపతులు రూ. 1,01,116 చెల్లించి లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఎంఆర్ రెసిడెన్సీ సభ్యులు మురహరి రావు దంపతులను ఘనంగా సత్కరించి, లడ్డును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మహేందర్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, శ్రీధర్, వాసు, హరి, శ్రీహరి, గోపికృష్ణారెడ్డి, విజయ్, చైతన్య రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేలంపాట ద్వారా వచ్చిన నిధులను సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు

# పీజేఆర్ నగర్‌లో భార్యపై కత్తితో దాడి చేసిన భర్త





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి పీజేఆర్ నగర్‌లో భార్యాభర్తల మధ్య అనుమానాల నేపథ్యంలో భార్యను చంపి తను చనిపోవాలనుకున్న భర్త శ్రీధర్ భార్య కళ్యాణిపై కత్తితో దాడి చేశాడు. భార్య ప్రతిగా భర్తపై దాడికి పాల్పడింది. ఈ సంఘటనలో శ్రీధర్ చేతికి గాయాలు కాగా, కళ్యాణికి మెడపై గాయాలు అయ్యాయి. గాయపడిన ఇద్దరినీ స్థానికులు కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వైద్యం పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో కళ్యాణి మెడపై గాయాలవ్వగా, ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ సమీక్ష

## ■ యూజీసీ ఎంఎంటీసీలోని ఈ స్టూడియోపై డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి ఆరా



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మంగళవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మల్టీమీడియా టీచింగ్ లెర్నింగ్ సెంటర్ (యూజీసీ ఎంఎంటీసీ) భవనంలోని ఈ స్టూడియో సౌకర్యాల పనితీరు, వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ స్టూడియో యొక్క సాంకేతిక లక్షణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిజినెస్ ఇంక్యుబేటర్ ఫ్యాకల్టీ, విద్యార్థులు, ఇంక్యుబేటీలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడానికి వీలుగా స్టూడియో పని వేళలను పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉపయోగపడేలా నాణ్యమైన ఉపన్యాస కంటెంట్‌ను రూపొందించడానికి కళాశాలల అధ్యాపకులకు హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వాలని కూడా వైస్ ఛాన్సలర్ ఆదేశించారు. ఇది విద్యార్థులకు మెరుగైన విద్యా వనరులను అందించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, యూజీసీ ఎంఎంటీసీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుషమ, మరియు ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్. గిరిధర్ కూడా పాల్గొన్నారు. ఈ లెర్నింగ్ వనరులను విస్తరించడంలో భాగంగా యూనివర్సిటీ ఈ స్టూడియోల వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

# జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

## ■ కిన్నెర బాలుర హాస్టల్‌లో విద్యార్థుల ఆహారం, సౌకర్యాలపై ఆరా తీసిన డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూ హెచ్) వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి సోమవారం యూనివర్సిటీలోని కిన్నెర బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన హాస్టల్ ఆవరణ, వసతి సౌకర్యాలు మరియు ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. వైస్ ఛాన్సలర్ మొదట హాస్టల్ వంటగది (కిచెన్) మరియు భోజనశాల (డైనింగ్ హాల్) ను పరిశీలించారు. వంటగదిలో ఉపయోగించే సామాగ్రి నాణ్యతను, విద్యార్థులకు వడ్డించే ఆహారం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా, హాస్టల్‌లో తమ పిల్లలను సందర్శించడానికి వచ్చిన కొందరు తల్లిదండ్రులతో కూడా ఆయన మాట్లాడారు. హాస్టల్ అధికారులు అందిస్తున్న నిర్వహణ, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు హాస్టల్ సేవలు, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు, అలాగే తమకు లభించిన ఆతిథ్యం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు వడ్డించే ఆహార నాణ్యతను స్వయంగా పరీక్షించడానికి, వైస్ ఛాన్సలర్ హాస్టల్ వార్డెన్‌లు, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. వడ్డించిన ఆహారం ఇంటి భోజనంలా చాలా రుచికరంగా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ తనిఖీ పర్యటనలో వైస్ ఛాన్సలర్‌తో పాటు రెక్టార్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, యూసీఈఎస్‌టీహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నరసింహారెడ్డి, హాస్టల్ వార్డెన్‌లు డాక్టర్ ఎ. రఘురాం, యూసీఈఎస్‌టీ హెచ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సత్యనారాయణ, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్‌లో ఇంటి నెంబర్.. చందానగర్‌లో కబ్జా..

## ■ సాంఘిక సంక్షేమ శాఖ స్థలానికి ఎసరు

## ■ బోర్డు పెట్టి అమ్మకానికి పెట్టిన కబ్జాదారుడు

## ■ డీసీకి జనం కోసం, జై భీమ్ యూత్ ఫిర్యాదు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 1:** జిహెచ్ఎంసిలో ఇంటి నెంబర్ల మాయాజాలం కొనసాగుతూనే ఉంది. ఒక సర్కిల్ ప్రాంతంలో ఇంటి నెంబర్ తీసుకుని దాని ఆధారంగా మరో సర్కిల్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని అమ్మకానికి పెట్టాడు ఓ ప్రబుద్ధుడు. ప్రభుత్వానికి చెందిన సాంఘిక సంక్షేమ శాఖ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి "ఫర్ సేల్" అని బోర్డు పెట్టడంతో బండారం బయటపడింది. ఈ అక్రమ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ప్రజావాణిలో చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గంగారంలోని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించిన 700 గజాల స్థలంలో ప్రహరీ గోడ నిర్మించారు. తప్పుడు ఇంటి నెంబర్, డాక్యుమెంట్లు సృష్టించి హైకోర్టు తీర్పును తొక్కిపెట్టి ఏకంగా అమ్మకానికి పెట్టాడు. తప్పుడు కాగితాలతో కార్వాన్ లో అడ్డదారిలో ఇంటి నెంబర్ తీసుకొని కోర్టును తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు. చందానగర్ స్థలానికి తప్పుడు పత్రాలు తయారు చేసి కార్వాన్ లో ఇంటి నెంబర్ తీసుకొని అందులో బోర్డు ఏర్పాటు చేసి అమ్మకానికి పెట్టడంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డీసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కసిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు జైభీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాండు, ప్రణీత్, తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు అమెరికా పయనం

**హైదరాబాద్ నవభూమి సెప్టెంబర్ 1:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అమెరికాలో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగే మహాసభకు హాజరయ్యేందుకు గాను ఢిల్లీ నుంచి శనివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. మున్నూరు కాపుల్లో మరింత ఐక్యతను పెంపొందించేందుకు, చైతన్యం పెంచడానికి "కనెక్టింగ్ మున్నూరుకాపు కమ్యూనిటీ గ్లోబల్లీ" అని నినదిస్తూ ఈ మహాసభను పెద్ది వెంకట్, సంగని రజనీకాంత్ తదితర ప్రముఖులు ఏర్పాటు చేశారు. ఈ మహాసభలకు ఎంపీ వద్దిరాజు, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, మన దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలలో నివసిస్తున్న పలువురు ప్రముఖులు హాజరవుతున్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పట్ల మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల హర్షం



**మేడ్చల్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కోసంఅసెంబ్లీలోబిల్లునుఆమోదింపజేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కి, పిసిసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కాటాక్షం ప్రజలపై ఉండాలి: ఎంపి ఈటల రాజేందర్







**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో సూరారం సుభాష్ నగర్ బాచుపల్లి మల్లంపేట్ తదితర ప్రాంతాలలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షులు మల్లా రెడ్డి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి భారత సింహారెడ్డి జెకె శేఖర్ యాదవ్ తదితర బిజెపి నాయకులు

## పాండు బస్తీలో ఆటో రిక్షా స్టాండును ప్రారంభించిన సురేష్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** ఆటో స్టాండ్ల ఏర్పాటు వలప్రజలు ఆటో రిక్షాల కోసం సులభంగా వెతకడానికి ఆటో స్టాండ్లు సహాయపడతాయి. నిర్ణీత స్థలాలలో ఆటో రిక్షాలను నిలబెట్టడం ద్వారా, ఆటో స్టాండ్లు రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తాయి. ఆటో రిక్షాలు రోడ్ల వెంబడి ఆగిపోకుండా, నిర్దిష్ట స్థలంలో ఉండటం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి. వినియోగదారులు ఆటో కోసం వెతకడానికి సమయం వృధా చేయకుండా, నేరుగా స్టాండ్కు వెళ్లి వెహికల్ను తీసుకోవచ్చు. అలాగేఆటో స్టాండ్లు ఆటోలను అద్దెకు తీసుకోవడానికి ఒక కేంద్రంగా పనిచేస్తాయి, వ్యక్తులు లేదా వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకెళ్లడానికి వీలు కల్పిస్తాయి అని సురేష్ రెడ్డి అన్నారు. ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా మీకు కేటాయించిన స్థానం లోనే పెట్టాలని సురేష్ రెడ్డి డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో పాండు బస్తీ కమిటీ నాయకులు, సభ్యులు, స్థానిక నాయకులు ఉన్నారు

## సూరారం డివిజన్‌లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని మెట్రో వాటర్ వర్క్స్ జిఎం మాధవి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సూరారం డివిజన్ కార్యదర్శి పసుల అంజయ్య మాట్లాడుతూసూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ న్యూ షాపూర్ నగర్ కళావతి నగర్ వివిధ బస్తీలలో పాతిక సంవత్సరాల క్రితం చేసినటువంటి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారై బస్తీలలో రోడ్లమీద మురుగునీరు వరదల ప్రవహిస్తుందని పాతిక సంవత్సరాల క్రితం ఉన్న జనాభా ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని దానికి ఇప్పుడు నాలుగు రెట్లు జనాభా పెరిగి పెద్దపెద్ద అపార్ట్మెంట్లు బిల్డింగులు అయిపోయి భూగర్భ డ్రైనేజీ లైన్లు నిండిపోయి మ్యానువల్స్ నుంచి బయటికి మురుగునీరు వస్తుందని గతంలో కూడా సంబంధిత అధికారులకు సిపిఎం పార్టీ నుండి వినతిపత్రం అందజేయడం జరిగిందని, అప్పటి వరకే టెంపరెవరిగా డ్రైనేజీ లైన్లు మ్యానువల్స్ క్లీన్ చేసి వెళుతున్నారని మళ్లీ వారం తర్వాత ఉన్నటువంటి సమస్య పునరావృతం అవుతుందని దీనివలన బస్తీ ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రోగాల బారిన పడుతున్నారని అన్నారు వెంటనే సూరారం డివిజన్లో ఉన్న అన్ని బస్తీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సమస్యను పరిష్కారం చేయగలరని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వస్తీ ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల ఆఫీసులను ముట్టడిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మధు సత్యనారాయణ నాగరాజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాలుష్యపు కోరల్లో ఎదులాబాద్ చెరువు - లక్షలాది రూపాయల చేపల మృత్యువాత

- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి
- కాలుష్యకారక పరిశ్రమలను తరలించాలి
- మత్యకారులకు న్యాయం చేయాలి







**మేడ్చల్- సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం రాష్ట్ర ఖజానాకు డబ్బు అందించే ఖర్జానగా మారిన క్రమంలో ఇక్కడ ఏర్పాటు చేయబడ్డ పరిశ్రమలు,డంప్ యార్డులు వెదజల్లుతున్న కాలుష్యం ఈ ప్రాంత ప్రజల జీవితాలకు మరణశాసనాలుగా మారుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి చర్లపల్లి పరిశ్రమలు డంప్ యార్డ్ వల్ల వెదజల్లే కాలుష్యం కారణంగా ఎదులాబాద్ చెరువులో దాదాపు 30 లక్షల రూపాయల చేపలు మృత్యు వాత పడ్డ విషయం తెలుసుకొని చెరువును పరిశీలించారు.ఈ అంశంపై మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ గారితో వీడియో కాల్ ద్వారా పరిస్థితిని తెలియజేయడం జరిగింది.. ఈ విధంగా ప్రతి ఏడు మత్యకార సోదరులు లక్షలాది రూపాయల నష్టం జరగడం ఈ కలుషిత నీటి వల్ల పశువుల పాలు కూడా కలుషితం అవుతూ రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు అని ఆయన పేర్కొన్నారు. పాలకులుగా ఉన్న పార్టీలు ఎమ్మెల్యేలు మాత్రం మొద్దు నిద్రను ప్రదర్శిస్తూ ఈ ప్రాంత ప్రజల ఉసురుపోసుకుంటున్నారు..ప్రభుత్వం లక్షణమే ఈటిపి ఎఫ్లుయేంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఈ కాలుష్య జలాలను శుద్ధిచేయాలి కాలుష్య పరిశ్రమలను ఇక్కడ నుండి తరలించాలి.ఈ కార్యక్రమంలో మండల మత్సుకార్యుల ప్రెసిడెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, మండల కార్యదర్శి రమేష్ నాయుడు బాధిత మత్సుకార్యుల తదితరులు పాల్గొన్నారు

## వినాయకుని నిమజ్జనంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షులు పి కృష్ణారెడ్డి

**కుత్బుల్లాపూర్ –సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆదివారం రాత్రి ముఖ్య అతిథిగా హాజరై వినాయకుని ప్రతిష్ఠించిన చోటే మోటార్ స్విచ్ ఆన్ చేసి వినాయక నిమజ్జనం చేయడం జరిగింది.కృష్ణారెడ్డి మాట్లాడుతూ గండిమైసమ్మ ఇంద్ర నగర్ కాలనీలో శివశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక నిమర్జన ఉత్సవం వినూత్న రీతిలో, వినాయకుడిని ప్రతిష్ఠించిన చోటనే నిమర్జన కార్యక్రమం చేయడం మంచి అనుభూతినిచ్చింది ముఖ్యంగా మట్టి వినాయకుని ప్రతిష్ఠించడం వల్ల ప్రకృతికి ఎంతో మేలని ఇలా వినాయకుడు కరిగిన మట్టి ఇండ్లలో మొక్కలు పెట్టుకోవడం కోసం ఉపయోగించడం గొప్ప ఆలోచన అని తెలియజేశారు నిర్వాహకులు వినాయకున్ని కరిగించిన మట్టిని తొట్టిలో నింపి పూల మొక్కను కాలనీ వాసులందరికి అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, పి మాధవరెడ్డి, ఆర్ నర్సింహాచారీ, యశ్వంత్ రెడ్డి, శివశక్తి కమిటీ సభ్యులు తాటి తోటి జానకిరామ్ జులకంటి రామ్ చరణ్ రెడ్డి, జులకంటి రామ్ ప్రసాద్ రెడ్డి,చింతకింది వీర ప్రతాప్ దాస్,కడెం నవీన్,రామ్,లంబాడి సాయి తదితరులు పాల్గొన్నారు

## పూజలు అందుకుంటున్న గణనాథులు



**కుత్బుల్లాపూర్– సెప్టెంబర్1:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం, 132 డివిజన్, నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో శ్రీ బజరంగ్ యూత్ అసోసియేషన్, వెన్నెలగడ్డ, ఆధ్వర్యంలో కిషోర్, అరుణ్ ప్రదీప్, సంజు, గుళ్ళ,రాహుల్, అరుణ్, శివ ఇతర సభ్యులు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ గణపతి ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించబడిందిపూజా కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ బజరంగ్ యూత్ అసోసియేషన్, వెన్నెలగడ్డ, కాలనీవాసులు స్థానికులు పాల్గొన్నారు.

## గణపతియ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గ సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో మధుమోహన్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు భరత్ సింహ్మారెడ్డి



**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణ నగర్, శివారెడ్డి నగర్,బ్యాంక్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, భవాని నగర్ సూరారం, సూరారం కాలనీ, శ్రీరామ్ నగర్గాజుల రామారం, ఎన్.టి.ఆర్ నగర్గాజుల రామార ,చంద్రా నగర్చింతల్, భగత్ సింగ్ నగర్లలో వివిధ కాలనీల సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకొని తదుపరి గణనాదుని అన్నదాన కార్యక్రమాలలోలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని కమిషనర్ - టౌన్ ప్లానింగ్ సిబ్బంది
- అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేస్తున్నా - పట్టించుకోని అధికారులు
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎక్కడా?
- రెసిడెన్షియల్ అనుమతులు - కమర్షియల్ నిర్మాణాలు
- ప్రభుత్వం ఆదాయానికి గండి,
- నిజాంపేట్ మున్సిపల్ కహానీ







**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పర్యవేక్షణ లోపం–టౌన్ సిబ్బంది అలక్ష్యం మూలంగా జోరు గా అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. జిపస్ల టు అనుమతులు తీసుకొని బహుళ్ళల నిర్మాణాలు నిర్మాణాలు జరుగుతుండంగా మరో వైపు రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్నా టౌన్ ప్లానింగ్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోకఫోవడతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నాయకులు వత్తిడి తో అక్రమ నిర్మాణాల వైపు చూడక పోవడం అంత్య భేటీలో తెలియాల్సి ఉంది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లోని నిజాంపేట్, ప్రగతినగర్, బాచ్ పల్లి రాజీవ్ గాంధీనగర్ జరుగుతున్న అక్రమ నిర్మాణాలు చూస్తే, ఇదేమి పరిస్థితి బిత్తర పోవాల్సి ఉందే. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం గండి పడుతుందనీ విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ లో టిపిఎస్– చైనుమేన్లు ఉన్నా పట్టించుకున్న ఆ దాఖలాలు లేవు. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అధికారులు పట్టించు కుంటా లేదా చూడాల్సిందే

# నిమజ్జనంలో అపశృతి - తండ్రి కొడుకుల మృతి

- దుండిగల్ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం - విద్యుత్‌ఘాతానికి ఓ వ్యక్తి బలి










**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పి.యస్ పరిధి గణేష్ నిమజ్జనం లో అపశృతి.తండ్రికొడుకుమృతిదుండిగల్ నాగలూరు చెరువు లో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన తండ్రి కొడుకులు నిమజ్జనం చేసిన తర్వాత అదుపు తప్పి చెరువు లో ఆటో పడి దుర్మరణం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో గాలింపు చర్యలు చేపట్టిన డిఆర్ఎఫ్ సిబ్బంది బ్బంది మూడు గంటలు శ్రమించి మృత దేహాలతో పాటు ఆటోను వెలికి తీసిన పోలీసులు.దుండిగల్ కు చెందిన శ్రీనివాస్ కుమారుడు వెస్లీ కాలనీ వాసులతో కలిసి గణేష్ నిమజ్జనానికి ఆటో లో వెళ్లారు. కాలనీ వాసులు నిమజ్జనం పూర్తి చేసుకుని ఇంటికి వచ్చారు.కానీ తండ్రి కొడుకులు కనిపించడం లేదని ఫోన్ చేశారు అయిన ఫలితం లేక పొవటం తో ఇంట్లో వారికి సమాచారం అందించారు.ఇంటికి రాకపోవటం ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటం వలన ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు పిర్యాదు చేశారు. చెరువు వద్ద పరశీలించగా చెరువు వద్ద ఒక రాయి చిందర వందరగా ఉండటలం తో చీకట్లో చెరువులో ఆటో పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ గాలింపు చర్యలు చేపట్టి మూడు గంటలు శ్రమించి మృత దేహాలను వెలికి తీసారు డిఆర్ఎఫ్ సిబ్బంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దుండిగల్ పోలీసులు

కుత్బుల్లాపూర్ : దుండిగల్ విద్యుత్ అధికారులు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి.. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, గండి మైసమ్మ నుండి మెదక్ వెళ్లే దారిలో, అండర్ గ్రౌండ్ విద్యుత్ షాక్ తగిలి, కూలి పని చేసే యువకుడు మృతిగండి మైసమ్మ నుండి నర్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనకరెంట్ కేబుల్ కోసం స్తంభం గుంతతవ్వుతుండగా ప్రమాదవశాత్తు,బూమిలోని కేబుల్ వైర్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన కూలి. ప్రాథమిక దర్యాప్తు లోమృతుడు మహబూబాబాద్ మల్యాల గ్రామానికి చెందిన గోపి(34) గా గుర్తింపు. దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు కోసం విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికుల మండిపాటు.సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు

# కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**మేడ్చల్ –సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి )–** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాకేత్ ప్రణామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి సొసైటీ నాయకులు సోలాపూర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షురాలు రత్నం మాట్లాడుతూ గత గురుపూర్ణిమ నాడు ప్రణామం నివాసి నర్మద భగవాన్ సాయిబాబా పేరుతో భిక్ష స్వీకరించగా తొమ్మిది వేల ఒక వంద రూపాయలు వచ్చాయని , ఆ డబ్బుతో 41 సోలాపూర్ దుప్పట్లు కొనుగోలు చేశామని చెప్పారు. వాటిలో 13 సెక్యూరిటీ గార్డులకు, 24 పారిశుధ్య కార్మికులకు, మిగతావి ఇతర సిబ్బందికి పంపిణీ చేశామని తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నిరంజనరావు, సజ్జా బాబు , పూర్ణచంద్రశాస్త్రి, మహోత్సవ సంఘం అధ్యక్షుడు కె.బి.ఎస్. ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులని దర్శించుకున్న దుండిగల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఈరోజు దుండిగల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మండపాలలో గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం బౌరంపేట్ లోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి భీమ్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, నాయకులు బైండ్ల గోపాల్, సునీల్, మహేందర్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్, స్థానిక నాయకులు, యువకులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మాన్ చౌదరి





**మేడ్చల్- (నవభూమి బ్యూరో)-** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (88) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో %ఎతీశీ% హరిప్రియ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భవానిపురం వీకర్ సెక్షన్‌లో సమస్యలు

## ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 1:** చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బస్తీవాసులు కోరారు. పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులను పూర్తి చేయాలని, డ్రైనేజీ పైప్‌లైన్, తాగునీటి సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. కాలనీవాసుల అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే గాంధీ త్వరలోనే కాలనీలో పర్యటించి, అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులను ప్రారంభిస్తామని, మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, భవానిపురం వీకర సెక్షన్ కాలనీవాసులు పాల్గొన్నారు

# ఆల్విన్ కాలనీలో గణేశ మండపాలను సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు

## అన్న ప్రసాద కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సోమవారం ఆల్విన్ కాలనీ పరిధిలోని పలు గణేశ్ మండపాలను సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు.
ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో సురభి రమేష్ రావు, బీబీసీ యూత్, ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలతో పాటు, శంషుగూడలో సురేష్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ నగర్‌లో రామకృష్ణ ఆధ్వర్యంలో, చాలీస్ మఖాన్‌లో ప్రీతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సతీష్ రావు సందర్శించారు. అన్ని చోట్ల వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాములు గౌడ్, సాయి, మాధవరెడ్డి, సాయి గౌడ్, రాజు, స్వామి, మున్నీర్ తో పాటు ఆయా గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అక్రమంగా అమ్ముతున్న గుట్కాలపై వ్యాపారులపై చర్యలు తీసుకోండి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**మేడ్చల్- (నవభూమి బ్యూరో )-** నిషేధంలో ఉన్న గుట్కాలపై చర్యలు తీసుకోవాలి అంటూ మేడ్చల్ కు చెందిన రమేష్ గుప్తా ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా నిషేధంలో ఉన్న గుట్కా, తంబాకు, కైనీ,లు అక్రమంగా అమ్ముతున్న హెూల్ సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రమేష్ గుప్తా జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని గుట్కా, తంబాకు, కైనిలను అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా జిల్లాలో నిబంధనలు పాటించని కల్లు దుకాణాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా కల్లు అమ్ముతున్నారని ఫిర్యాదు చేశారు. శుభ్రం లేని కల్లు సీసాలలో కల్లు అమ్ముతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దుమ్ము ధూళితో వాహనాల ద్వారా కల్లు కాంపౌండ్లకు తరలిస్తున్నారని, కల్లు కాంపౌండ్ లో కల్లు కొనుగోలు చేసే వారికి బిల్లు తప్పకుండా ఇవ్వాలని కోరారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కల్తీ కల్లు అమ్ముతున్న వ్యాపారస్తులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లు దుకాణంలో అక్రమంగా మధ్య అమ్ముతున్న కల్లు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లు వ్యాపారస్తుల లైసెన్సులను రద్దు చేయాలని రమేష్ గుప్త డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కళ్యాణమండపంలో జరిగిన పాత పెన్షన్ పోరాట సాధన సభ విజయవంతం

## వివిధ ఉద్యోగ జేఏసి నాయకులకు టీఎన్జీయూస్ కేంద్రం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ధన్యవాదాలు



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 01 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ టీఇజేఏసీ చైర్మన్ శ్రీ మారం. జగదీశ్వర్ అధ్యక్షతన ఈరోజు ఆర్టీసీ కళ్యాణమండపంలో జరిగిన పాత పెన్షన్ పోరాట సాధన సభకు హాజరై విజయవంతం చేసిన వివిధ ఉద్యోగ జేఏసీల నాయకులకు, తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవోస్ ఉద్యోగులకు పేరుపేరునా టీఎన్జీయూస్ కేంద్రంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ధన్యవాదాలు తెలియచేసారు.

# రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలి, ఏవో సాయి శివ

**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 1 :** మండల పరిధిలోని అన్నిగ్రామాల రైతులు తమ పంటల వివరాలను ఆయా గ్రామాల ఏఈఓలకు అందించాలని ఏఓ సాయిశివ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడు తూ ఆగస్టు 26వతారీకునుంచి మండలం లో పంట నమోదుకార్యక్రమంప్రారంభించ బడినదని కావున రైతులందరూ కూడా తమ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ పంటల వివరాలనున నమోదు చేయించు కోవాలన్నారు.
అదేవిధంగాఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ద్వారాపంటనమోదు చేయడం జరుగుతుందని వరి,పెసర,పత్తి ,మొదలగుపంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున, పంటనమోదు అనేది రైతుభరోసాకి తప్ప నిసరి చేసినందున,రైతులందరూ కూడా తమ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు

# కారు అదుపుతప్పి ఓ షాపింగ్ మాల్లోకి దూసుకెళ్లగా- షోరూమ్ అద్దాలు ధ్వంసం







**కుత్బుల్లాపూర్ ,- సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో తెల్లవారుజామున జరిగిన ప్రమాదం.ఓ షాపింగ్ మాల్‌లో దూసుకెళ్లిన కారు. షోరూమ్ ముందు ఉన్న అద్దాలు గ్లాసు డోర్ ద్వంసం,తప్పిన పెను ప్రమాదం. సి.సి ఫుటెజ్‌లో నమోదైన ప్రమాదం దృశ్యాలుకుత్బుల్లాపూర్ – సుచిత్ర సెంటర్ వెల్లె రహదారిలో అతి వేగంగా డ్రైవ్ చేస్తూ అదుపు తప్పి ఫ్యాషన్ సిటి షోరూమ్ అద్దాలు ద్వంసం చేసి అనంతరం అధే వేగంగా వెల్లి పోయున కారు.అన్ లైన్‌లో ఫిర్యాదు చేసిన షాపింగ్ మాల్ యాజమాన్యం. పలు ప్రవేట్ ఆసుపత్రులు, షోరూమ్ ఉన్న ఈ ఏరియా లో వీధి మలుపు చాలా వంపుగా ఉండి మధ్యలో పాదాచారులు రోడ్డు దాటడానికి అనువుగా ఉండటంతో జరుగుతున్న రహదారి ప్రమాదాలుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు

# వినాయకుని మండపాలు వద్ద ఏర్పాటు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కెఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్, అయోధ్య నగర్, గార్డెన్ బస్తీలలో వినాయక మండపాల వద్ద సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి మమమమమ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ విచ్చేసిశ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ,,బాలరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, బాలు, ధన్రాజ్, శ్రీనివాస్,అచ్చిబాబు, శరభయ్య కుత్బుల్లాపూర్ గార్డెన్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల హరి వేణుగోపాల్,సలహాదారులు ఘనబోయిన నర్సింగ్ రావు, ఉప్పల హరి, సభ్యులు సురేష్, రాజేష్, రమేష్. అయోధ్య నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, రమేష్, భాస్కర్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల పేరుతో వేధింపులు తగదు

## ఎన్‌వోసీల జారీలో అలసత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

## ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనుమతులు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1:** హైదరాబాద్: బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల విషయంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమీక్షించారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు అధికారులు అలసత్వం చూపుతున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండీఏ కార్యదర్శి ఇలంబర్తిని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని... వాటిని ఎంతమాత్రం సహించేది లేదని సీఎం హెచ్చరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని సీఎం ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని సీఎం అన్నారు. ఈ విషయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం హెచ్ఎండీఏ సెక్రటరీని ఆదేశించారు. సమీక్షలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా టెక్కలి విశ్రాంత ప్రొఫెసర్ రావిరాల కాంతయ్యతో మాలమహానాడు నేత హసేన్ భేటీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1 :** ఈరోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలవడానికి స్వగృహానికి వచ్చారు. వారికి ఘనంగా స్వాగతం పలికి ప్రముఖ రచయిత డి నటరాజ్ రాసిన సకల సమస్యలకు ఏకైక పరిష్కారం భారత రాజ్యాంగం పుస్తకం బహుకరించి శుభాభివందనాలు తెలియజేసిన పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్

# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ్ కమిటీ సభ్యులు కాదరయ్య వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాదవితరణచేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణేష్‌కు హెచ్ఏఎల్ యూనియన్ నాయకుల పూజలు

## ప్రత్యేక ఆరాధన చేసిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1 :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహా గణపతిని బాలానగర్‌లోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) కు చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సందర్శించారు. వినాయక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఈ రోజు వారు గణపతికి ప్రత్యేక హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ నిర్వాహక సభ్యులు వీణ గారు యూనియన్ నాయకులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె. వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, కూకట్‌పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు జోగారావు, ఎస్. నాగరాజు, జాయింట్ సెక్రటరీలు డి. వెంకటపతి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలెపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ రంగారెడ్డి నగర్, గాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వినాయకుడి నిమర్జనం కార్యక్రమం ముఖ్యతిధిగా పాల్గొని విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఇన్నిరోజులు విగ్నేశ్వరుడికి ప్రత్యేక భక్తి, శ్రద్దాలతో పూజలు చేసి ఆ గణనాథుని ఆశీస్సులు పొందారు అని కొనియాడారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు..ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మోటే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజాల్కర్, యండి షాకీర్, ప్రదీప్, జి రమేష్, తోకల శ్రీను, ప్రదీప్, రామగిరి, జ్ఞానేశ్వర్ రెడ్డి, సంపత్, రాజు గౌడ్,నవీన్ రెడ్డి, అజ్జా నర్సింహా, వెంకట్ రెడ్డి, దుర్గ,దిలీప్,నవీన్, శివ, సత్యం, రఫీక్, సోహెల్, కిరణ్, మహమ్మద్ షాబుద్దీన్, యండి సాజీద్, యండి అబూబాకర్, పర్మేష్, లడ్డు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# సహాయక, మరమ్మతు పనులు వేగవంతం చేయండి

**(1 వ పేజీ తరువాయి)** చెంగిచర్లతో పాటు జియాగుడ, అంబర్ పేటలోని స్లాటర్ హౌస్‌ల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని అధునాతన యంత్రాలు వాడేలా చూడాలని అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని, మాంసం విక్రేతలు అన్ని నిబంధనలు పాటించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా, పశు సంవర్ధక శాఖలు సమగ్ర నివేదికలు రూపొందించి రెండు రోజుల్లో అందజేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆసుపత్రుల భవనాల పనులు వేగవంతం చేయడంతో పాటు వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జోంగ్తూని సీఎం ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక పనులు వేగవంతం చేయాలని, పరిహారాలు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు ఎస్డీఆర్ఎఫ్ నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు సకాలంలో వినియోగితా పత్రాలు (యూసీ) సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపత్తు సమయాల్లో స్పందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్ దళాలు వరదల సమయంలో మెరుగైన సేవలు అందించడంపై ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరేషన్లలో పాల్గొని 217 మందిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డికి సీఎం సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగానికి కావల్సిన అధికారులు, సిబ్బందిని వెంటనే సర్దుబాటు చేయాలని సీఎస్‌కు సీఎం సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో మున్ముందు అకాల వర్షాలు, వరదలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండడంతో పాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్ర స్థాయికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాల్లో పనులకు కంటింజెంట్ కింద కలెక్టర్లకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లా కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున నిదులు విడుదల చేస్తామని సీఎం తెలిపారు. సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి కె.మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, డీజీపీ డాక్టర్ జితేందర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడం పైన ఆరా తీసిన సీఎం.. తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించించిన ముఖ్యమంత్రి.. భారీ వర్షాల సమయం లో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రం లో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలి. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలి . వర్షాలు,వరదల కారణం గా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలి. గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డి ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పనిచేసింది. ఎన్డీ ఆర్ ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలి. రాష్ట్రం లో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేర కు రోడ్లు దెబ్బతిన్నాయని సీఎం దృష్టి కి తెచ్చిన అధికారులు. రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలి. హెచ్ఎం డీ ఏ పరిధిలో చెరువుల నోటిపై వెంటనే జరగాలి.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్ శాఖలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ - విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు వేదిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ నిర్వహించారు. లోటస్ గోల్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు తమ ప్రతిభ, నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదికను అందించింది. ఈ ప్రత్యేక సందర్భంలో, విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి సన్మానించిన ప్రముఖ విద్యావేత్త, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ విద్యారత్న లయన్ డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు విలువైన సందేశాన్ని అందించారు. ఈ వేడుక విద్యార్థుల జీవితంలో మరిచిపోలేని ఘట్టంగా నిలిచింది.

**ప్రముఖ హోదాలు చేపట్టిన విద్యార్థి నాయకులు:**

హెడ్ బాయ్ (School Pupil Leader): మాస్టర్ సంగి శ్రీ రుత్విక్
హెడ్ గర్ల్ (School Pupil Leader): కుమారి సాయి రాచనా
డెప్యూటీ (బాయ్): మాస్టర్ బి. హిమతేజ్ రెడ్డి
డెప్యూటీ (గర్ల్): కుమారి నూతన సహస్ర
స్పోర్ట్స్ కెప్టెన్: మాస్టర్ టీ. అక్షయ్ కుమార్
స్పోర్ట్స్ వైస్ కెప్టెన్: కుమారి ఎస్. అన్విత్రా రెడ్డి
కల్చరల్ కెప్టెన్: కుమారి సమ్విత్రా శ్రీ
డెప్యూటీ కల్చరల్ కెప్టెన్: మాస్టర్ ఎస్. వృశాంక్
స్వచ్ఛ భారత్ కెప్టెన్: కుమారి చ. వర్షిత
స్వచ్ఛ భారత్ వైస్ కెప్టెన్: మాస్టర్ జె. హర్షవర్ధన్
బ్లూ హౌస్ కెప్టెన్: కుమారి కువిరా షా
బ్లూ హౌస్ వైస్ కెప్టెన్: మాస్టర్ కె. శ్రీహన్
గ్రీన్ హౌస్ కెప్టెన్: కుమారి వేదా శ్రీ
గ్రీన్ హౌస్ వైస్ కెప్టెన్: మాస్టర్ టీ. ఆదిత్య
రెడ్ హౌస్ కెప్టెన్: కుమారి పి. ఇప్సితా






రెడ్ హౌస్ వైస్ కెప్టెన్: మాస్టర్ బి. సేన రెడ్డి
యెల్లో హౌస్ కెప్టెన్: మాస్టర్ ఎస్. లోకేశ్
యెల్లో హౌస్ వైస్ కెప్టెన్: కుమారి సుసాని
డిసిప్లిన్ కెప్టెన్: కుమారి ఎల్. రూప
డిసిప్లిన్ వైస్ కెప్టెన్: మాస్టర్ డి. కార్తికేయ రెడ్డి

ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు తమ ఆలోచనలు పంచుకున్నారు. హెడ్ బాయ్ మాస్టర్ రుత్విక్ నాయకత్వం అంటే సేవ అని స్పష్టం చేస్తూ అందరినీ సమష్టిగా పనిచేయమని పిలుపునిచ్చారు. హెడ్ గర్ల్ సాయి రాచనా ఈ రోజు






తన జీవితంలో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. డెప్యూటీ హిమతేజ్ రెడ్డి ఈ బాధ్యత గర్వకారణమని తెలిపారు. ఇతర నాయకులు కూడా నిబద్ధత, క్రమశిక్షణ ప్రాముఖ్యతను ఉద్ఘాటించారు. చైర్మన్ డా. కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రేపటి పౌరులు అని, వారు తీసుకునే ప్రతి అడుగు పాఠశాల, సమాజం, దేశానికి గర్వకారణం కావాలని అన్నారు. విద్యార్థులు తెలివితేటలతో సమాజాన్ని ముందుకు నడిపే శక్తి కలిగిన వారని, ప్రతి విషయంలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ వేడుక విజయవంతంగా ముగిసింది.
















